

ముస్తాబైన వేదిక

మహానాడు నిర్వహణ కోసం ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. తొలి రెండురోజులు జరిగే 23వేల మంది కోసం వేదిక తయారు చేశారు. డయాస్‌పై 450 మంది కూర్చునే విధంగా రూపొందించారు. అటు పక్కనే సీఎం చంద్రబాబు సీఎంవో క్యాంపు ఆఫీసు, రక్తదాన శిబిరం, ఫొటో ఎగ్జిబిషన్, డైనింగ్, మీడియా పాయింట్, సమీపంలోనే 300 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాటు చేశారు. చివరి రోజు బహిరంగసభకు ఐదు లక్షల మందితో నిర్వహించనున్నారు. వేదిక కూడా దాదాపు పూర్తయింది. అయితే సోమవారం కూడా పలుమార్లు వర్షం కురిసి ఏర్పాట్లకు అడ్డంకి కలిగించింది.



ముస్తాబైన వేదిక



స్వచ్ఛాంధ్ర డ్రెస్ కోడ్ ధరించి మహానాడు వేదికపై నుంచి సంఘీభావం తెలుపుతున్న మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి తదితరులు

కడప నగర శివారులోని పబ్బాపురం వద్ద 125 ఎకరాల్లో నిర్వహించనున్న మహానాడు పండుగకు సర్వం సిద్ధమైంది. వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు ప్రతినిధుల సభ, బహిరంగసభకు వేర్వేరుగా ఏర్పాట్లు చేశారు. మంగళ, బుధ, గురువారాల్లో మహానాడు కార్యక్రమం జరగనుంది. మహానాడు నిర్వహణ కోసం నాలుగు రోజులుగా మంత్రుల బృందం నిర్విరామంగా పనిచేసింది. మహానాడులో పాల్గొనేందుకు సోమవారం రాత్రి సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి కడపకు చేరుకోగా, కుప్పం నుంచి రోడ్డు మార్గాన టీడీపీ జాతీయ కార్యదర్శి నారాలోకేశ్ సైతం వచ్చారు. ఇరువురూ వేదిక వద్దనే బస చేశారు.



మహానాడు ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేశ్



కడప విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ శ్రీధర్, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



మహానాడు ప్రాంగణం వద్ద సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, రితేష్‌రెడ్డి తదితరులు



చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్

నేటి నుంచి మహాపండుగ

● మూడురోజుల పాటు మహానాడు ● కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు

● సర్వం సిద్ధం
● అతిథులకు సీమ వంటకాలతో విందు
● ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అతిథులకు బస
● కడపకు చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్

(కడప-ఆంధ్రజ్యోతి): కడపలో నిర్వహించే మహానాడును టీడీపీ చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మాజీ సీఎం జగన్ జిల్లా కావడంతో పాటు సీమలో గతంలో ఎన్నడూ లేని విధంగా 45 అసెంబ్లీ స్థానాలను కూటమి గెలుచుకుంది. ఈ నేపథ్యంలో సీమ నడిబొడ్డు అయిన కడపలో గతానికి భిన్నంగా మహానాడును నిర్వహించాలని నిర్ణయించారు. ఏర్పాట్లకు వర్షం అడ్డంకిగా మారినా 19 కమిటీలు వేసుకుని పనులను యుద్ధ ప్రాతిపదికన చకచకా చేసేశారు. గత మహానాడులను మించి ఏర్పాట్లు చేశారు.

మొదటిరోజు ఇలా..

మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి ప్రతినిధుల నమోదు కార్యక్రమం జరగనుంది. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నమోదుతో ఈ కార్యక్రమం మొదలు అవుతుంది. 10.30కి ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారు. 10.30 నుంచి 10.45 వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తారు. 10.45 నుంచి 11 వరకు పార్టీ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఇతర ముఖ్య నాయకులను వేదికపైకి ఆహ్వానించి పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. 11 నుంచి 11.05 వరకు జ్యోతిప్రజ్వలన, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. 11.05 నుంచి 11.10 వరకు తెలుగు తల్లి గీతాలాపన, 11.10 నుంచి 11.20 వరకు మరణించిన కార్యకర్తలకు నేతల సంతాపం, 11.20 నుంచి 11.30 వరకు జాతీయ ప్రధాన కార్యదర్శి నివేదిక, 11.30 నుంచి 11.45 వరకు ఏపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. 11.45 నుంచి పార్టీ జమాఖర్చుల నివేదిక, 11.50 నుంచి 12.45 వరకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రారంభ ఉపన్యాసం చేస్తారు. మధ్యాహ్నం 12.45 నుంచి ఒంటిగంట వరకు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, ఆరుసూత్రాల నియమావళిలో సవరణలు అంశంపై చర్చించనున్నారు. ఒంటిగంట నుంచి 1.05 వరకు జాతీయ అధ్యక్షుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. 1.05 నుంచి 2 వరకు భోజన విరామం. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ఆరుసూత్రాల్లో భాగంగా 'కార్యకర్తనే అధినేత', 'యువగళం' అంశాలపై చర్చ ఉంటాయి. సాయంత్రం 5 నుంచి 6.30 వరకు రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ, వెనుకబడ్డ ప్రాంతాలపై శ్రద్ధ, మౌలిక సదుపాయాల కల్పన, మారుతున్న రాష్ట్ర ముఖచిత్రం, విద్యుత్‌రంగంలో విప్లవాత్మక మార్పులపై చర్చించనున్నారు. తొలి రెండురోజులు జరిగే పార్టీ ప్రతినిధుల సమావేశానికి 23వేల మందిని ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తారు.

రెండోరోజు

ఉదయం 10గంటలకు మహానాడు ప్రారంభం అవుతుంది. ఉదయం 10 గంటల నుంచి 10.15 వరకు యుగపురుషుడు ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి, 10.15 నుంచి ఒంటిగంట వరకు ఆరుసూత్రాల్లో మూడో అంశమైన తెలుగు జాతి విశ్వఖ్యాతి, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఆరుసూత్రాల్లో 4, 5, 6 అంశాలైన స్త్రీశక్తి సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాత అండ అంశాలపై చర్చిస్తారు. 4.30 నుంచి 5 వరకు సమగ్ర నీటి ప్రణాళికలో ఉజ్వల ప్రగతి, ప్రజల సంరక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై తీర్మానం, సాయంత్రం 5గంటల నుంచి 6 వరకు రాజకీయ తీర్మానం, 6 నుంచి 7 వరకు జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన, ప్రమాణ స్వీకారం, ప్రసంగం ఉంటాయి. ఇక మూడోరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి బహిరంగసభ ఉంటుంది.

మంత్రుల బృందం బిజీబిజీ

మహానాడు ఏర్పాట్లపై మంత్రుల బృందం సమీక్ష నిర్వహించింది. బహిరంగసభకు జన సమీకరణపై మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారాయణ, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్ధనరెడ్డి, ఎమ్మెల్యేలు అమర్‌నాథరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, అరమిల్లి రాధాక్రిష్ణ, చింతమనేని ప్రభాకర్, మార్కెట్‌యార్డు బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని కడప ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. కాగా.. మహానాడులో క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను మంత్రి వాసంశెట్టి సుభాష్ పరిశీలించారు. స్వచ్ఛ మహానాడు కార్యక్రమానికి డ్రెస్‌కోడ్ జాకెట్లు ధరించాలన్నారు. పరిశుభ్రమైన ఆకర్షణీయమైన వేదికగా మార్చేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, నిమ్మలరామానాయుడు, స్వచ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభిరాం, బీసీ కార్పొరేషన్ చైర్మన్ సత్యబాబు, పద్మరాజు కమిటీలో ఉన్నారు. ఇక భోజనశాల వద్ద ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సవిత, ఉమ్మడి సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు.

మహానాడు వేదిక ఏర్పాట్ల పరిశీలన

మహానాడు వేదిక ఏర్పాట్లను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధనరెడ్డి, వాసంశెట్టి సుభాష్, అచ్చెన్నాయుడు, గుండు సంధ్యారాణి, నారాయణ, మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు ఆర్.మాధవి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, వరదరాజులరెడ్డి, చింతమనేని ప్రభాకర్, భూమా అఖిలప్రియ , పులివర్తి నాని తదితరులు పరిశీలించారు.

కడపకు చేరుకున్న ముఖ్యనేతలు

మహానాడు వేళ టీడీపీకి చెందిన నేతలంతా కడపకు చేరుకున్నారు. సోమవారం సాయంత్రానికే ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, అండమాన్ నికోబార్ నుంచి పలువురు టీడీపీ కార్యకర్తలు, నేతలు కడపకు వచ్చారు. వారిలో కొందరు మహానాడు వేదిక వద్దకు వచ్చారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వీరికి వసతి కల్పించారు.

ఎన్టీఆర్ ఓ చరిత్ర - మంత్రి నిమ్మల రామానాయుడు



ఎన్టీఆర్ ఒక చరిత్ర. దేశానికి సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి నందమూరి తారకరామారావు, రూ.35 పెన్షన్‌తో పాటు మండల వ్యవస్థ, బలహీన వర్గాలకు 34 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించారు. ఎన్టీఆర్ హయాంలో మహానాడు అత్యంత క్రమశిక్షణతో జరిగేది. ఆ వారసత్వాన్ని చంద్రబాబు కొనసాగించారు. సంస్థాగతంగా పార్టీని చంద్రబాబు బలోపేతం చేశారు. చంద్రబాబు పనితీరు మెచ్చుకుని యువత ప్రత్యేకంగా ఆకర్షితులయ్యారు. అలాగే చంద్రాబాబు ఒక ప్రత్యేక ముద్ర వేశారు. మహిళలకు డ్వాక్రా సంఘాలు, దీపం పథకం ద్వారా గ్యాస్, యువతకు, విద్య, ఉపాధి అమలుచేసిన ఘనత చంద్రబాబుదే. సాఫ్ట్‌వేర్ రంగాన్నీ తీసుకువచ్చారు. జాతీయ స్థాయిలో చక్రం తిప్పిన నాయకుడు చంద్రబాబు, భవిష్యత్తుకు స్ఫూర్తి నారాలోకేశ్. యువగళం పాదయాత్ర ద్వారా యువతకు ఆకర్షితులయ్యారు. మహిళలను ఏ విధంగా చైతన్యం చేయాలి, పార్టీని ఎలా బలోపేతం చేయాలన్న దానిపై పూర్తి దృష్టిసారించారు. భారతదేశంలో కోటికి పైగా సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ టీడీపీ.

ఐదు వేల మందితో బందోబస్తు

మహానాడు సందర్భంగా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేశారు. ఐదువేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 15 చోట్ల అన్ని జిల్లాల బార్డర్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. మహానాడు వేదిక భద్రతకు 15 మంది ఐపీఎస్ అధికారులు, 30 మంది అడిషనల్ ఎస్పీలు, 60మంది డీఎస్పీ స్థాయి, 200 మంది సీఐలు, ఎస్ఐలు పాల్గొననున్నారు. ట్రాఫిక్, పార్కింగ్‌లకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ కోసం ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశారు. 120 కెమెరాలతో మహానాడు ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్స్‌ను ఉపయోగిస్తున్నారు. ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేకంగా డైవర్షన్‌లు ఏర్పాటు చేశారు. సోమవారం కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, కడప ఎస్పీ అశోక్‌కుమార్, ఇతర పోలీసు అధికారులు వేదిక ప్రాంతాన్ని పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధప్రాంతాల పోలీసులు కడపకు చేరుకున్నారు. ప్రతినిధుల సభ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బస చేసే ప్రాంతాలు, సీఎంవో ఆఫీసు, డైనింగ్, ఎంట్రీ, ట్రాఫిక్ అన్ని చోట్ల పరిశీలించి బందోబస్తుకు సూచనలు చేశారు.





అలంకరణ కమిటీ మహానాడులో 5000 చెట్లు ఏర్పాటు చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్సీ, జోన్ కోఆర్టినేటర్ మంతెన సత్యనారాయణ

సిద్ధమవుతున్న మహా రుచులు



సీకేదిన్నె, మే 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మహానాడుకు తరలి వస్తున్న వారికి మహారుచులు సిద్ధమవుతున్నాయి. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, నాయకులు వస్తుండడంతో వారి ఆహార అలవాట్లకు అనుగుణంగా మహానాడు ప్రాంగణంలో వివిధ రుచులతో వంటకాలు సిద్ధం చేస్తున్నారు. అందుకు అవసరమైన కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, మాంసాహారం సిద్ధం చేస్తున్నారు. ఒకవైపు ఆహార పదార్థాలు, మరోవైపు స్వీట్లు, కూరలు, అన్నీ విడివిడిగా చేస్తూ అతిథులకు అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. వచ్చిన అతిథులు మహానాడును గుర్తుంచుకునేలాగా వివిధ రకాల రుచులతో వంటలు సిద్ధం చేస్తున్నారు.

పెనుగొండ నుంచి సైకిల్ ర్యాలీ



పెనుగొండ నుంచి మహానాడుకు తరలివెళ్తున్న వారికి స్వాగతం పలుకుతున్న చీఫ్‌విప్ అంజనేయులు, బీటెక్ రవి

పులివెందుల, మే 26 (ఆంధ్రజ్యోతి): సత్య సాయి జిల్లాలోని పెనుగొండ నుంచి మహా నాడుకు చేపట్టిన సైకిల్ ర్యాలీకి పులివెందులలో ప్రభుత్వ చీఫ్ విప్ అంజనేయులు, పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి స్వాగతం పలికారు. సోమవారం సా యంత్రం పులివెందులలో పెనుగొండ నుంచి వస్తున్న ఈ సైకిల్ ర్యాలీకి పులివెందుల రింగురోడ్డు వద్ద వీరు స్వాగతం పలికారు. టీడీపీ ఎన్నికల గుర్తు అయిన సైకిల్‌పై మహానాడుకు రావడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని చీఫ్‌విప్ పేర్కొన్నారు. అన్నిదారులు కడపలో జరుగుతున్న మహా నాడుకే అన్నట్లు రాష్ట్రం నలుమూలల నుంచి టీడీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివస్తున్నారని, ఈ కార్య క్రమాన్ని పూర్తిస్థాయిలో జయప్రదం చేసు కుందామన్నారు.

యువరైతు ఆత్మహత్య

● పంటల సాగులో నష్టాలు రావడం..
● చేసిన అప్పులు తీర్చలేక...

7

ఇక నుంచి వైఎస్సార్ కడప జిల్లా

● జిల్లా వాసుల సెంటిమెంట్‌ను గౌరవిస్తూ ఉత్తర్వులు

కడప (కలెక్టరేట్)/కలికిరి, మే 26 (ఆంధ్రజ్యోతి): కడపలో మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న టీడీపీ మహానాడు సందర్భంగా ప్రభుత్వం జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా పేరు మార్పునకు సంబంధించి అభ్యంతరాలకు ఇచ్చిన గడువు ఆదివారంతో ముగియడంతో జిల్లా ప్రజల సెంటిమెంటును గౌరవిస్తూ వైఎస్సార్ జిల్లాగా ఉన్న పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాకతాళీయమే అయినా సరిగ్గా మహానాడు ప్రారంభానికి ముందు కడప పేరును మార్చడం గమనార్హం. గతంలో ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ మరణానంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు గుర్తుగా కడప జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్చింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన అనంతరం కడప పేరును తొలగిస్తూ కేవలం వైఎస్సార్ జిల్లాగా మార్చింది. అయితే చారిత్రక ప్రాశస్త్యమున్న కడప పేరును తొలగించడంపై సెంటిమెంటు పరంగా జిల్లా వాసులను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిల్లా వాసుల మనోభావాలకు అనుగుణంగా తిరిగి వైఎస్సార్ కడప జిల్లా పేరును పునరుద్ధరించింది. ఆ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు.

కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

● ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి

అమరావతి, మే 26 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా చరిత్రను, సంప్రదాయాలను గౌరవిస్తూ కూటమి ప్రభుత్వం 'వైఎస్ఆర్ కడప' జిల్లాగా పేరు మార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ప్రకటించారు. మహానాడు ముచ్చటలో వైఎస్ఆర్ పేరు పలకాల్సి వస్తుందని.. ఒక రోజు ముందు ఏకంగా జిల్లా పేరునే మార్చేశారని సోమవారం ఆమె అసహనం వ్యక్తం చేశారు. వ్యక్తిగతంగా ఇది బాధాకరమే అయినా.. వారి నిర్ణయాన్ని పార్టీ స్వాగతిస్తోందని తెలిపారు. మహానేత మరణానంతరం వైఎస్ఆర్ కడపగా కాంగ్రెస్ పార్టీయే మార్చిందని గుర్తు చేశారు.

1 నుంచి డీలర్ల వద్దే బియ్యం పంపిణీ

కడప (కలెక్టరేట్), మే 26 (ఆంధ్రజ్యోతి): ఎండీయూ వాహనాల ద్వారా కాకుండా పాత పద్ధతిలో డీలర్ షాపుల ద్వారానే జూన్ 1 నుంచి పేదల బియ్యం పంపిణీ జరిగేలా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఈనెల 25వ తేదీ ఎండీయూ వాహనాల సేవలను పూర్తిగా రద్దు చేస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్‌గౌర్ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జిల్లావ్యాప్తంగా 340 ఎండీయూ వాహనాల సేవలు శాశ్వతంగా రద్దు కానున్నాయి. 1 నుంచి 15వ తేదీ వరకు బియ్యం, ఇతర సబ్సిడీ సరుకులు ఇచ్చేలా డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా 65 ఏళ్ల పైబడిన వారికి, శారీరక వికలాంగులకు ఇంటి వద్దకే బియ్యం అందజేసే బాధ్యత డీలర్లకే అప్పగించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము, వేంపల్లె, కడప జిల్లా

ఆర్.ఓ.సి.నెం. 23/2025 **బహిరంగ వేలము ప్రకటన** తేది:26.05.2025.

ఇందు మూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమేమనగా 2025-2026వ సంవత్సరమునకు అనగా 01.06.2025 నుండి 31.03.2026వ తేదీ వరకు వేంపల్లె గ్రామ పంచాయతీకి సంబంధించిన సంత మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ (షాపింగ్ రూములు) బహిరంగ వేలము పద్ధతిన మార్కెట్ మరియు షాపింగ్ రూములు అద్దె నిర్ణయించుటకై 30.05.2025వ తేదీ శుక్రవారము ఉదయము 11:00 గంటల నుండి సంత మార్కెట్ వేలము మరియు 2:30 గంటలకు షాపింగ్ కాంప్లెక్స్ (షాపింగ్ రూములు)లను డివిజనల్ పంచాయతీ అధికారి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని వేంపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడునని తెలియజేయడమైనది.

30.05.2025వ తేదీ సంత మార్కెట్ మరియు అద్దె వసూలు కొరకు వేలము వేయు పంచాయతీ షాపింగ్ రూముల వివరములు

వరుస సంఖ్య	వేలము వివరములు	చెల్లించవలసిన డిపాజిట్	ఆస్తి విలువ సర్టిఫికెట్
1	మార్కెట్ వేలమునకు	రూ., 30,00,000/-	రూ., 15,00,000-00
2	బి.ఆర్.జి.ఎఫ్.షాపింగ్ రూములు-8	ఒక్కొక్క రూముకు 15,000/-	రూ., 3,00,000-00
3	జెండామాను షాపింగ్ రూములు-6	ఒక్కొక్క రూముకు 15,000/-	రూ., 3,00,000-00
4	మార్కెట్ షాపింగ్ రూములు-6	ఒక్కొక్క రూముకు 15,000/-	రూ., 3,00,000-00
5	సంత మార్కెట్ రూములు-2	ఒక్కొక్క రూముకు 15,000/-	రూ., 3,00,000-00

గమనిక: 01-06-2025 నుండి 31-03-2026 వరకు అనగా 10 నెలల కాలమునకు బహిరంగ వేలము నిర్వహించబడును

వేలము షరతులు:- 1. వేలము పాటలో పాల్గొను వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయిలు వుండరాదు. 2. చెల్లించవలసిన డిపాజిట్ పంచాయతీ కార్యదర్శి, వేంపల్లె గ్రామ పంచాయతీ పేర బ్యాంకు డ్రాఫ్టు రూపములో చెల్లించవలెను. 3. వేలంలో హెచ్చుపాటదారుని పాటను ఖాయము చేయబడును. ఖాయము కాబడిన మొత్తమును 06.06.2025లోగా (డిపాజిట్ మొత్తము పోగా) పూర్తిగా చెల్లించవలెను. అట్లు చెల్లించని పక్షములో డిపాజిట్టును దండుగ పద్దు క్రింద జమ చేయబడును మరియు తిరిగి వేలము వేయబడును. డిపాజిట్ వాపసు ఇవ్వబడదు. 4. డిపాజిట్ మొత్తము DD in Favour of "panchayat secretary, vempalli, payable at SBI vempalli or pulivendula. 5. దరఖాస్తులు తేదీ:30.05.2025 ఉదయము 10:30 గంటలలోపు కార్యాలయము నందు సమర్పించి రశీదు పొందవలెను. ఏ వేళనైనను ఏ కారణములు తెలుపకుండా వేలము నిర్వహించకుండా వాయిదా వేయుటకుగాని, వేలం పాటను రద్దు పరుచుటకు గ్రామ పంచాయతీకి పూర్తి అధికారము కలదు. 6. సవాలు నిలిచిన మొత్తముపై 12% జి.యస్.టి.ని ప్రభుత్వము వారికి సవాలుదారుడు చెల్లించి అగ్రిమెంట్ రాయించి ఇవ్వవలెను. 7 ఇతర వివరములు, వేలం షరతులు ఆఫీసు వేళ యందు తెలుసుకోవచ్చును. 8 హెచ్చు పాటదారుడు సంత మార్కెట్‌ను కొత్తగా నిర్మించిన రైతు బజారు సముదాయంలో నిర్వహించవలెను. 9. హెచ్చు పాటదారుడు పూర్తిగా గ్రామ పంచాయతీకి సొమ్ము చెల్లించని యెడల రెండవ హెచ్చు పాటదారునికి వేలం పాట అప్పగించబడును.

సం/- కె. రామసుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ వేంపల్లె.

'ఆనం'తో ఫొటోకు ప్రజల ఆసక్తి



సీకేదిన్నె, మే 26(ఆంధ్రజ్యోతి): (ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకుడు ఆనం వెంకటరమణారెడ్డితో ఫొటో దిగడం కోసం మహానాడులో ప్రజలు ఆసక్తి చూపారు. మహానాడును సందర్శించేందుకు సోమవారం ఆనం వెంకటరమణారెడ్డి వచ్చారు. దీంతో ఆజానుబాహుడైన ఆనంతో ఫొటోలు, సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. దీంతో ఆయనతో ఫొటోలు తీసుకునేందుకు ఎక్కువ సమయం గడిపారు.

ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి

వీరపునాయునిపల్లె, మే 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలోని గ్రామ సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రంలో ఏర్పాటుచేయాలని సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో మండల బీజేపీ అధ్యక్షుడు గంగినేని తులసినాయుడు వినతిపత్రాన్ని తహసీల్దార్ లక్ష్మీదేవికి అందించారు. ఆధార్ కార్డులో చేర్పులు,అడ్రస్సులు మార్చుకోవాలంటే ఎర్రగుంట్ల, వేంపల్లె, పులివెందుల, ప్రొద్దుటూరులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతోందన్నారు.

టీడీపీ జెండా రెపరెపలాడాలి

ఎమ్మెల్యే ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు, బీటెక్ రవి

పులివెందుల, మే 26 (ఆంధ్రజ్యోతి): పులివెందులలో టీడీపీ జెండా రెపరెపలాడించాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం నియోజక వర్గంలోని తొండూరులో టీడీపీ మహానాడు కార్యక్రమంలో భాగంగా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో టీడీపీ బలోపేతానికి బీటెక్ రవి ఆధ్వర్యంలో గట్టి పునాది పడుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ జెండా పులివెందులలో ఎగురవేద్దామన్నారు. కడపలో మూడు రోజులుపాటు జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) మాట్లాడుతూ తొండూరు మండలంలో వైఎస్ కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని ప్రజలకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సుమారు 75 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని స్థానిక ప్రజలకు పంపిణీ సాగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమం తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్‌రెడ్డి, మండల నాయకుడు శివమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సాగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడులో అపశ్రుతి

సీకేదిన్నె, మే 26 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడులో స్వల్ప అపశ్రుతి చోటుచేసుకుంది. మహానాడు ఏర్పాట్లలో భాగంగా వైఎస్ఆర్ సర్కిల్ రింగ్ రోడ్డు వద్ద టీడీపీ జెండాలు కడుతున్న సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో నరసరామయ్య గారిపల్లెకు చెందిన కిరణ్‌కుమార్ అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఘటనలో కాళ్లు, చేతులకు గాయాలు కావడంతో పాటు ఎడమకాలు మెడమ భాగం పూర్తిగా కాలిపోయింది. అయితే చికిత్స నిమిత్తం కడపలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరో ఘటనలో మహానాడు ప్రాంగణం వద్ద బారికేడ్లు మీదపడి ఇద్దరు వీఆర్వోలకు తీవ్ర గాయాలయ్యాయి. అట్లూరు మండలానికి చెందిన వీఆర్వోలు దొరబాబు, సుబ్బన్న డ్యూటీలో ఉండగా ప్రమాదవశాత్తు బారికేడ్లు మీద పడడంతో గాయాలపాలయ్యారు. చికిత్స నిమిత్తం వెంటనే వీరిని రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

సమస్యలపై నిర్లక్ష్యం తగదు

కడప కలెక్టరేట్, మే 26 (ఆంధ్రజ్యోతి): అర్జీదారుల సమస్యల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు తమ సమస్యలను వివరిస్తూ అర్జీలను డీఆర్వోకు, అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, ఎస్డీసీలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మూర్తికి అభినందనలు



మూర్తిని అభినందిస్తున్న తుంగా రమణయ్య

కడప సెవెన్ రోడ్స్, మే 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కడప జిల్లా టీడీపీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ, సీనియర్‌న్యాయవాది జీఎస్ మూర్తి, తిరుమల తిరుపతి దేవస్థానానికి స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులైన సందర్భంగా, కడప జిల్లా జనసేన నాయకుడు తుంగా రమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎస్ మూర్తికి అభినందనలు తెలిపారు.

జగన్‌తో రాష్ట్రం సర్వనాశనం

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు

చెన్నూరు, మే 26 (ఆంధ్రజ్యోతి): జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్నిరకాల సర్వనాశనం చేశారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు అన్నారు. సోమవారం చెన్నూరుకు వచ్చిన ఆయన మండల పార్టీకార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ నెల 29న జరిగే పసుపు పండుగ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోవాలన్నారు. ఈ మహానాడు జిల్లాకు వరమని గతంలో ఎప్పుడూ జిల్లాలో జరగలేదని ఇప్పుడు వచ్చిన అవకాశం విజయవంతంగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రతి నాయకుడు, కార్యకర్త తన వంతుగా రెండురోజుల పాటు నిరంతరం గట్టి కృషి చేయాలన్నారు. కమలాపురం నియోజకవర్గం నుంచి 70వేల మంది ఈ మహానాడుకు తరలిరావాల్సి ఉందని, అందులో చెన్నూరు మండలం నుంచి పదివేల మందికి పైగా తరలిరావాలని, చెన్నూరు నుంచి ఐదువేల సంఖ్యకు ఏ మాత్రం తగ్గకుండా ప్రజలు తరలివచ్చేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో మహానాడు విజయవంతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మనోహర్ నాయుడు, మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నేతలు శివారెడ్డి, రామక్రిష్ణారెడ్డి, షబ్బీర్‌హుస్సేన్, ఆకుల ప్రసాద్‌బాబు, రామకోటిరెడ్డి, అక్బర్, వేల్పుల సుబ్రమణ్యం, శ్రీలక్ష్మి, సుధాకరరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, విశ్వం, లక్ష్మీనారాయణ, గోదిన శ్రీనివాసులు, రాజశేఖర్‌రెడ్డి, గిరి, వెంకట్రామిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, కొండాల చెన్నయ్య, డాక్టర్ పిచ్చయ్య, వెంకటరమణారెడ్డి, క్రిష్ణయ్య, అబ్దుల్లా, బలసింగాయపల్లె భాస్కర్‌రెడ్డి, సుదర్శన్, ఆకుల చలపతి పాల్గొన్నారు.

జిల్లా సమస్యలపై దృష్టి పెట్టండి

కడప,కలెక్టరేట్,మే 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కరించక పోగా, మహానాడు పేరుతో జిల్లా ప్రజలను టీడీపీ అన్యాయం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయజ్యోతి ధ్వజమెత్తారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరాజుద్దీన్,ప్రసాద్ గౌడ్, మామిళ్లబాబు,సంజయకాంత, రహమతుల్లా ఖాన్, గౌస్ పీర్ విజయసుశీల్,పాలగిరి శివ పాల్గొన్నారు.

పెండింగ్‌లో వున్న లెప్రసీ అలవెన్స్ ఇవ్వాలి



కడప మారుతీనగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కూటమి సర్కార్ ఆశాలకు ఇచ్చిన హామీలకు త్వరితగతిన జీ.వోలు జారీచేయడంతో పాటుగా పెండింగ్‌లో వున్న లెప్రసీ అలవెన్స్ ఇవ్వాలని ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా ఏ.పీ. ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది. కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ, కల్పన,బాదుల్లా, ఆశాలు పాల్గొన్నారు.

గండి అంజన్నను దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు



అంజన్నను దర్శించుకుంటున్న మంత్రి అచ్చెన్నాయుడు

చక్రాయపేట/ఒంటిమిట్ట మే 26 (ఆంధ్రజ్యోతి): గండి వీరాంజనేయ స్వామిని సోమవారం రాష్ట్ర పశుసంవర్ధక, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణఫలంతో స్వాగ తం పలికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గండి ఆంజనేయస్వామి చరిత్ర, పాపాఘ్ని పవిత్రత, మకరతోరణం లాంటివి అడిగి తెలుసుకున్నారు. స్వయాన శ్రీరామ చంద్రుడు లిఖించిన శిల్పం గండి క్షేత్రంలోనే ఉందని పూజారులు తెలపడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అలాగే ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చరిత్ర గురించి వివరించారు. ఆలయంలో శిల్ప సంపద అద్భుతంగా ఉందని మంత్రి కొనియాడారు. గండి దేవస్థానం, ఒంటిమిట్ట ఆలయాల అర్చకులు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహానాడు భోజన వసతి ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చీఫ్ విప్ ఆంజనేయులు, బీటెక్ రవి

పులివెందుల, మే 26 (ఆంధ్రజ్యోతి): కడప మహానాడుకు వచ్చే టీడీపీ శ్రేణులకు భోజన వసతి కల్పించేందుకు చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు, పులివెందుల ఇన్ చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి)లు పరిశీలించారు. కడపకు వెళ్లే దారిలో మెడికల్ కళాశాల సమీపంలో అనంతపురం జిల్లాలోని దాదాపు 10 నుంచి 12 నియోజకవర్గాల నుంచి మహా నాడుకు వచ్చే టీడీపీ శ్రేణులకు బీటెక్ రవి భోజన ఏర్పాట్లను చేప ట్టారు. అనంతపురం జిల్లా నుంచి వచ్చే టీడీపీ శ్రేణులు ఇక్కడ భోజనం చేసే అవకాశం ఉన్నందున ఈఏర్పాట్లను వీరు పరిశీలించారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు

కడప మారుతీనగర్, మే 26 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ జి.కోటేశ్వరరావు సోమవారం చిన్నచౌకు కొండాయపల్లెలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. గ్రంథాలయ రెఫరెన్స్ సెక్షన్‌లో డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతతో మాట్లాడారు. పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సంబంధిత కార్యదర్శికి సూచించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి రూ.కోటి నిధులు విడుల చేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీ రుద్దీన్, అసిస్టెంటు లైబ్రేరియన్లు తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె పంచాయతీలో అవినీతిపై విచారణ

- ప్రాథమికంగా రూ.8లక్షల అవినీతి జరిగినట్లు నిర్ధారణ

వేంపల్లె, మే 26 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె పంచాయతీలో జరిగిన అవినీతిపై పులివెందుల డీఎల్‌పీఓ భూమిరెడ్డి రమాదేవి ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. వీఎన్‌పల్లె డిప్యూటీ ఎంపీడీఓ రామ్ సింగ్, ఇతర అధికారులు ఈ విచారణ కొద్దిరోజులుగా చేస్తున్నారు. 2019 నుంచి 2022 వరకు అప్పట్లో పనిచేసిన ఈఓ, జూనియర్ అసిస్టెంట్, సిబ్బందిపై అవినీతి ఆరోపణలు రావడంతో ఈ విచారణ నిర్వహిస్తున్నారు. నీటిపన్ను, ఇంటిపన్ను, ఇంటి ప్లానింగ్ అప్రూవల్ కోసం చెల్లించిన రసీదులను ఇప్పటి వరకు పరిశీలించి విచారణ జరిపారు. ఇందులో సుమారు రూ.8లక్షల మేర అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా బయటపడినట్లు అధికారుల సమా చారం. ఇక పనులు జరిగిన ఎంబుక్కులు, ఇతర రికార్డులను తనిఖీ చేయాల్సి ఉంది. ఈ విషయమై డీఎల్‌పీఓ రమాదేవి మాట్లాడుతూ విచారణ దాదాపుగా పూర్తయ్యిందని మరికొద్ది రోజుల్లో పూర్తిచేసి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. అనంతరం ఈఓ రామసుబ్బారెడ్డి, పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వేంపల్లెలో పారిశుధ్యం మెరుగ య్యేందుకు, తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని డీఎల్‌పీఓ రమాదేవి సూచించారు. పంచాయతీ ప్రధాన సమస్యల గురించి చర్చించారు.

యోగా దినోత్సవంలో 10 లక్షల మంది పాల్గొనేలా కృషి

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), మే 26 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్టణంలో జూన్ 21న నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి జిల్లా నుంచి పది లక్షల మంది పాల్గొనేలా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారని.. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా మన జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 28న జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి వర్యులు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ హెల్పర్లు, టీచర్లు, ఆశా, హెల్త్‌వర్కర్లు, జిల్లా అధికారులు తదితరులు 5 వేల మందితో మదనపల్లి బీటీ కాలేజీ గ్రౌండ్‌లో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఒకే చోట యోగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యోగాంధ్ర లింక్, క్యూఆర్ కోడ్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరు 4232 ట్రైనర్లు, 72,691 మంది ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ఎక్కువ సంఖ్యలో జిల్లా నుంచి రిజిస్టర్ చేసుకునేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 28న నిర్వహించే యోగా కార్యక్రమంలో మీడియా వారికి కూడా ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేస్తామని, యోగాలో పాల్గొని కార్యక్రమాన్ని విస్తృతంగా కవరేజ్ చేయాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ పాల్గొన్నారు.

యువరైతు ఆత్మహత్య..

- పంటల సాగులో నష్టాలు రావడం..
- చేసిన అప్పులు తీర్చలేక...



రాహుల్‌రెడ్డి (ఫైల్)

పెద్దతిప్పసముద్రం, మే 26 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగం వదిలి వ్యవసాయంపై మక్కువతో స్వగ్రామానికి వచ్చి పంటలు సాగుచేసి నష్టపోయిన యువరైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పీటీఎం మండలం తుమ్మరకుంట గ్రామ పంచాయతీ బురదవాండ్లపల్లెలో జరిగింది. బురదవాండ్లపల్లెకు చెందిన గంగిరెడ్డి కుమారుడు రాహుల్ రెడ్డి (25) ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని బెంగళూరులో కొన్నాళ్ల పాటు ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేశాడు. అయితే వ్యవసాయంపై ఉన్న మక్కువతో మూడు సంవత్సరాల క్రితం స్వగ్రామానికి చేరుకున్నాడు. తన దగ్గర ఉన్న పెట్టుబడితో వ్యవసాయం ప్రారంభించాడు. పెట్టిన పంటలు సక్రమంగా చేతికి అందకపోవడంతో తిరిగి పలువురి దగ్గర అప్పులు చేసి దోస, టమోట, కర్భూజ పంటలు సాగు చేశాడు. పంటలు బాగా పండినా ధరలు లేక పోవడంతో వరుసగా నష్టాలు వచ్చాయి. ఎంతో ఆశతో వ్యవసాయ రంగంలోకి దిగిన యువరైతుకు కష్టాలు కన్నీళ్లే మిగిలాయి. పంటల ద్వారా పూర్తిగా నష్టపోవడం, అప్పుల బాధ ఎక్కువ కావడంతో మనస్థాపానికి గురై ఈనెల 16న పొలం వద్దే పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబీకులు తిరుపతిలోని స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. బాగా చదువుకుని ఉద్యోగం చేస్తూ తమకు అండగా ఉంటాడనుకున్న కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. యువరైతు ఆత్మహత్యతో బురదవాండ్లపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పీటీఎం పోలీసులు తెలిపారు.

గుండెపోటుతో ఉపాధి కూలి మృతి

రామాపురం, మే 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాచపల్లి పంచాయతీకి చెందిన టేకూరి రెడ్డెన్న (69) అనే ఉపాధి కూలి గుండెపోటుతో సోమవారం మృతి చెందినట్లు ఏపీవో పెంచలయ్య తెలిపారు. రోజు మాదిరే సోమవారం కూడా ఉపాధి పనికి వెళ్లి అక్కడ కాలువలో పూడికతీత పనులు చేసి తిరిగి ఇంటికి తనతో పాటు కూలీలందరూ వస్తూ ఉండగా మార్గ మధ్యంలోకి రాగానే ఒక్కసారిగా గుండె పోటు రావడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

చాక్లెట్ ఇప్పిస్తానని ఆశ చూపి.. చిన్నారులను మభ్యపెట్టిన అపరిచిత వ్యక్తి

- దేహశుద్ధి చేసిన కుటుంబసభ్యులు
- పోలీసులకు అప్పగింత

జమ్మలమడుగు, మే 26 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎ.కంబాలదిన్నె గ్రామంలో మూడేళ్ల చిన్నారిపై జరిగిన ఘటనను ప్రజలు ఇంకా మరువకముందే మరో చిన్న ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే... జమ్మలమడుగు నుంచి కోవెలకుంట్ల వెళ్లే బైపాస్ సర్కిల్ పక్కన శివారెడ్డి కాలనీ ఉంది. అక్కడ ఆదివారం 24 ఏళ్ల ఓ వ్యక్తి అక్కడే ఉన్న ఇద్దరు 5 నుంచి 7 సంవత్సరాలు వయస్సు గల చిన్నారులకు చాక్లెట్ ఇప్పిస్తానని ఆశచూపి రోడ్డుపైకి పిలుచుకు వెళుతుండగా.. స్థానికులు గమనించి వెంటనే కుటుంబ సభ్యులకు చెప్పారు. దీంతో ఆ వ్యక్తికి అక్కడే దేహశుద్ధి చేసి అర్బన్ పోలీసు స్టేషన్‌లో పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ తమకు రాబడిన సమాచారం మేరకు ఘటనాస్థలానికి వెళ్లి విచారించామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు చెప్పిన వివరాల మేరకు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడా జరుగకుండా చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

బైకును ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి



మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి (ఫైల్)

పోరుమామిళ్ల, మే 26 (ఆంధ్ర జ్యోతి): మోటారుబైకును కారు ఢీకొన్న సంఘటనలో వెంకటరెడ్డి (55) అనే వ్యక్తి మృతి చెందాడు. పోరుమామిళ్ల మండలంలోని కొండుగారిపల్లెకు చెందిన పెద్దిరెడ్డి వెంకటరెడ్డి అనే కాంట్రాక్టరు సోమవారం సొంత పని నిమిత్తం మోటారు బైకులో బద్వేలు వైపు వెళుతుండగా చెన్నారెడ్డిపేట సమీపంలో కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈవిషయం తెలియడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బోరున విలపించారు. జిల్లా పరిషత్ చైర్మన్ రామగోవిందురెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి, వైసీపీ అదనపు సమన్వయకర్త విశ్వనాథ రెడ్డి మృతుని స్వగృహానికి వెళ్లి నివాళులర్పించారు.

వ్యక్తిపై దాడి.... కేసు నమోదు

పులివెందుల, మే 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో గత రాత్రి ఓ వ్యక్తిపై జరిగిన దాడికి సంబంధించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో పట్టణంలోని క్రిస్టియన్‌కాలనీలో కుమార్ అనే వ్యక్తిపై లక్కి, రెమో, రాజన్న, దానమయ్యలు ఇనుప కడ్డీలతో దాడి చేశారన్నారు. ఈ దాడిలో కుమార్‌కు రక్తగాయాలయ్యాయి. బాధితుడు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కుక్కల దాడిలో పొడదుప్పి మృతి



పెనగలూరు, మే 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగారెడ్డిపల్లె కంబాలకుంట గ్రామాల మధ్యలో ఉన్న సిద్ధిగారికుంటలో సంచరి స్తున్న పొడదుప్పిపై కుక్కలు దాడి చేసి చంపివేశాయి. చిట్వేలి ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఎఫ్ఎస్‌వోలు సావిత్రి, ఎఫ్‌బీవోలు కేవీ సుబ్బయ్య, సుబ్బరాయుడు సంఘటన స్థలానికి చేరుకుని దుప్పి కాకర్లవారిపల్లె వెటర్నరి ఆసుపత్రికి తరలించారు. వెటర్నరీ డాక్టర్ వేదవతి పొడదుప్పికి పోస్టుమార్టం నిర్వహించారు. కాగా, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నన ఎక్కడా తాగునీటికి కొరతలేదని, కంపచెట్లలో రాలిపోయిన కాయలను తినేందుకు వచ్చి కుక్కల దాడిలో మృతి చెందిందని అటవీశాఖ సిబ్బంది తెలిపారు.

పిచ్చికుక్క స్వైర విహారం.. 50 మందిపై దాడి

బద్వేలుటౌన్, మే 26 (ఆంధ్రజ్యోతి) : బద్వేలులో ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తూ మున్సిపాలిటీలో ప్రజలు భయభ్రాంతులకు గురిచేసింది. సోమవారం పట్టణంలోని సిద్దవటంరోడ్డు మొదలుకొని ఆర్టీసీ బస్టాండు, నాలుగురోడ్ల కూడలి, పోరుమామిళ్లరోడ్డు, అబ్బరాతివీధి, దూదేకుల వీధి, భావనారాయణనగర్, కుమ్మరికొట్టాల, ఆంజనేయనగర్, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తూ, చిన్నా, పెద్ద, ముసలి, ముతక అనే తేడాలేకుండా 50 మందిపై దాడి చేసింది. దూదేకుల వీధిలోని సుభాన్‌బీ, ఆర్టీసీ బస్టాండు వద్ద బస్సుకోసం ఎదురుచూస్తున్న మహాలక్షుమ్మ, గాండ్లవీధికి చెందిన రామయ్య, వీరారెడ్డి కాలేజీవద్ద కేవీ సుబ్బారెడ్డి, గుంతపల్లె క్రాస్ వద్ద వీరయ్య, గాంధీనగర్‌కు చెందిన శ్రీను, కూరగా యల మార్కెట్ వద్ద లక్ష్మీపాలెంకు చెందిన సుబ్బమ్మ, కోటి రెడ్డినగర్‌కు చెందిన చంద్రశేఖర్, మోక్షిత్‌రామ్, బాలాజీ, శ్రీని వాసులు తీవ్రంగా గాయపడ్డారు. కాళ్లు, చేతులు, మెడ, చెవులు, వీపు, పిక్కలపై విచక్షణా రహితంగా దాడిచేసింది. దీంతో మున్సిపల్ అధికారులు అప్రమత్తమై పట్టణాన్ని జల్లెడపట్టి అతి కష్టంమీద పిచ్చికుక్కను బంధించి చంపేశారు. ఒకే రోజు ఇంత మందిపై దాడి చేయడంతో ప్రజలంతా ప్రభుత్వాసుపత్రికి పరుగులు పెట్టారు. దీంతో ప్రభుత్వాసుపత్రిలో పిచ్చికుక్కదాడిలో గాయపడిన బాధితులతో ఆసుపత్రి అంతా కిక్కిరిసిపోయింది. తొలుత ఆసుపత్రిలో సిబ్బంది తక్కువగా ఉండటంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న సూపరెంటెండెంట్ సుబ్బారెడ్డి వెంటనే సిబ్బందిని అప్రమత్తంచేసి గాయపడిన వారికి చికిత్స చేశారు. ఇటీవల కాలంలో బద్వేలు మున్సిపాలిటీలో కుక్కలు అనేక మందిపై దాడిచేసి కరుస్తున్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ మృతి

పీలేరు, మే 26 (ఆంధ్ర జ్యోతి): విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ మృతి చెందాడు. పీలేరు పట్టణం తిలక్ వీధి లో కాపురముంటున్న అప్స ర్‌పాషా(40) తాపీ మేస్త్రీగా పని చేస్తుండేవాడు. సోమ వారం ఉదయం ఏపీఐఐ సీ-3 లేఔట్ లోని ఓ ఇంటి నిర్మాణ పనులకు వెళ్లాడు. అక్కడ పనిచేస్తుండగా విద్యుత్ తీగలు తగలడంతో షాక్‌కు గురయ్యాడు. ఈవిషయాన్ని గమనించిన ఇంటి యజ మాని, సహచర కూలీలు అతన్ని హుటాహుటిన పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెంది నట్లు వైద్యులు తేల్చారు. అప్సర్ పాషాకు భార్య అప్సా ఫాతిమా, ముసాద్(10), ఖతీజా(8) అనే ఇద్దరు పిల్లలు న్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు దుర్మరణం

పెద్దతిప్పసముద్రం, మే 26 (ఆంధ్రజ్యోతి): ఓ లారీ అతి వేగంతో రావ డంతో ఓ బాలుడు అక్క డికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన మండలంలోని వరికసువుపల్లెలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేర కు... తుమ్మర కుంట పం చాయతీ వరికసువుప ల్లెకు చెందిన సుధాకర్ రెడ్డి కుమారుడు పురిసిత్ రెడ్డి (14) మెయిన్ రోడ్డు మీద ఆడు కుంటుండగా ఓ కెమికల్ లారీ బి.కొత్తకోట వైపు నుంచి కర్ణాటక రాష్ట్రం చెలూరు వైపు వెళ్లేందుకు అతి వేగంగా వెళుతూ బాలుడిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

ముగ్గురు మహిళా వైద్యుల బదిలీ

కలికిరి, మే 26 (ఆంధ్రజ్యోతి): కడప, అన్నమయ్య జిల్లాల్లో ముగ్గురు మహి ళా వైద్యులను బదిలీ చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసిం ది. కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో అనటమీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ సి.యామినీ దేవిని తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు బదిలీ చేసింది. భార్యా, భర్తల కారణంతో ఖాళీగా వున్న పోస్టులోకి ఆమెను నియమించింది. అదే విధంగా వేంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ హోదాలో పనిచేస్తున్న డాక్టర్ యు.బి. లక్ష్మీప్రియను అదే హోదాతో తిరుపతి గొల్లపల్లె పీహెచ్‌సీకి బదిలీ చేశారు. ఈ బదిలీ కూడా భార్యా, భర్తల కారణంతోనే జరిగింది. ఇక అన్నమయ్య జిల్లా గాలివీడు సీహెచ్‌సీలో పని చేస్తున్న డాక్టర్ కె.రాధామాధవిని ఖాళీగా వున్న ఇదే జిల్లాలోని పీలేరు మండలం రేగళ్ళు పీహెచ్‌సీకి బదిలీ చేశారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబం సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ మంజులా డి.హోస్మణి సోమవారం వేర్వేరుగా మూడు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.


చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యం

- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

ప్రొద్దుటూరుటౌన్, మే 26 (ఆంధ్రజ్యోతి): చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే తమ లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీతోనే రిజర్వేషన్ల కల సాకారం అవుతుందన్నారు. మిలిటెంట్ తరహా పోరాటాలతోనే అనేక బీసీ సంక్షేమ పథకాలను సాధించామని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీ, తెలంగాణాలో బీసీల కోసం ఉద్యమించామని తెలిపారు. అందువలన ఆ రెండు రాష్ట్రాల్లో బీసీలకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. కాగా గతంలో ఏ ప్రభుత్వం కులగణన చేయడానికి ముందుకు రాలేదని, 96 ఏళ్ల తర్వాత ప్రధాని మోదీని కులగణన చేయడానికి ఒప్పించామన్నారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మలు మాట్లాడుతూ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా దామాషా ప్రకారం బీసీలకు ప్రత్యేక బడ్జెట్, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లలో బీసీలకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, బీసీ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీనరసయ్య, సహ అధ్యక్షుడు సందు శివనారాయణ, రాష్ట్ర సెక్రటరీ జనరల్ డీవీ రాజు, జిల్లా అధ్యక్షుడు జింకా జయప్రకాశ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, శివనారాయణయాదవ్, గురుమూర్తి, బాలకృష్ణయాదవ్, సువాంతి, రాష్ట్ర కార్యదర్శి రెడ్డయ్య, విజయకుమార్, సాధు గోపాలకృష్ణ, ప్రభుకుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమ్మెను విరమించిన వైద్య సిబ్బంది

దువ్వూరు, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమ్మె ముగిసింది. దువ్వూరు మండలంలోని పలు గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న 14 మంది సిబ్బంది సోమవారం ఆయా గ్రామాల పరిధిలో విధులకు హాజరయ్యారు. వారి సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హామీ ఇవ్వడంతో 27 రోజుల పాటు జరిగిన సమ్మె ఎట్టకేలకు ముగిసింది. ఈమేరకు దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు వికసిత, హేమలతను వీరు కలిసి తాము విధులకు హాజరవుతున్నట్లు జాయినింగ్ రిపోర్టును అందజేశారు.

పోట్లదుర్తిలో మంత్రులకు ఘన స్వాగతం



మంత్రి కొల్లురవీంద్రకు స్వాగతం పలుకుతున్న సీఎం సురేష్‌నాయుడు

ఎర్రగుంట్ల, మే 26(ఆంధ్రజ్యోతి): మహానాడుకు వచ్చే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సీనియర్ నాయకులు చాలా మంది పోట్లదుర్తికి చేరుకోవడంతో వారికి ఘనస్వాగతం లభించింది. ఇక్కడ అందరికి బస ఏర్పాట్లు చేశారు. సోమవారం కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, మంత్రి కొల్లు రవీంద్ర, బాపట్ల ఎంపీ తేనేటి క్రిష్ణప్రసాద్, ఒంగోలు ఎంపీ మాగుంటి శ్రీనివాసరెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ, ఎమ్మెల్యే బేబీనాయన, , మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, అనేక మంది సోమవారం రాత్రి పోట్లదుర్తికి చేరుకున్నారు. వారందరికి టీడీపీ సీనియర్ నాయకుడు సీఎంసురేష్ నాయుడు శాలువాకప్పి స్వాగతం పలికారు. మరికొంతమంది మంత్రులు ఇక్కడికి చేరుకోనున్నారు.



ఆర్టీపీపీని సందర్శించిన మంత్రి

ఎర్రగుంట్ల, మే 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధకశాఖామాత్యులు కింజారపు అచ్చెన్నాయుడు ఆర్టీపీపీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీపీపీలోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడి పూజారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి కి మంత్రి పూజలు చేయగా అర్చకులు తీర్థ ప్రసా దాలు అందజేశారు.

మహానాడును జయప్రదం చేయండి



జమ్మలమడుగులో మహానాడు పోస్టర్లు విడుదల చేస్తున్న ఇన్‌చార్జి మంత్రి సవిత, ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, మే 26 (ఆంధ్రజ్యోతి): కడపలో ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు పండుగను జయప్రదం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. కడప జిల్లా నాయకులు కోరిన మేరకు మహానాడు జరుపుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు నారా లోకేశ్ నిర్ణయించడం అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిఅయ్యాయన్నారు. జమ్మలమడుగులోని టీడీపీ కార్యాలయం లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితమ్మ, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డిలతో కలిసి సోమవారం టీడీపీ మహానాడు పండుగను పురష్కరించుకుని కడపలో జరిగే సభకు ప్రతి ఒక్కరు తరలి రావాలని విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. కడపలో మూడు రోజులపాటు 43వ మహానాడు పండుగ జరుగబోతోందన్నారు. కడప తొలి గడప అనే కడపలో చంద్రబాబు, లోకేశ్ మహానాడు పండుగ జరుపుకోవడానికి నిర్ణయించడం చరిత్రలో నిలిచిపోయే విధంగా జనసమీకరణ భారీగా తరలి రావాలన్నారు. ఇందుకోసం 13 కమిటీలను ఏర్పాటు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల నడుమ పుట్టిన పార్టీ అని, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించారని ఇది తెలుగు ప్రజలకు ఒక వరమన్నారు. తాము మహానాడుకు మూడు లక్షల మంది టార్గెట్ అనుకుంటే ప్రస్తుతం 5 నుంచి 6 లక్షల మంది ప్రజలు రాబోతున్నట్లు ఆమె తెలిపారు. మహానాడు సభకు జమ్మలమడుగు నియోజకవర్గంలోని భారీ నుంచి అతి భారీగా టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డితో కలిసి ప్రజలు రావాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహానాడు పండుగను పురష్కరించుకుని జనసమీకరణ కోసం భూపేశ్‌రెడ్డితోపాటు తనకు జమ్మలమడుగు ప్రాంతాన్ని కేటాయించారని, అందుకు భారీగా జనసమీకరణ తరలి రావాలని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులకు, అభిమానులకు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, జంబాపురం రమణారెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ రాకేష్, కర్నాటి రామాంజనేయరెడ్డి, కల్లుట్ల మాబూవల్లి, బిర్రు సంతోష్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు అభివృద్ధికి కలిసి రావాలి

ప్రొద్దుటూరు , మే 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం విభేదాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద కూటమి ప్రభుత్వంలో ముందుకు సాగని అభివృద్ధి పనులపై ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఆగిపోయిన కూరగాయమార్కెట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలన్నారు. నూతన పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌ను వెంటనే ప్రారంభించేలా మహానాడులో తీర్మానం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడులో టీడీపీ కార్యకర్తల సత్తా చాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు , మే 26 (ఆంధ్రజ్యోతి) : కడపలో ఈనెలు 27, 28, 29 తేదీలలో జరిగే టీడీపీ జాతీయ మహానాడు కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు తమ సత్తాచాటాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మే 27, 28 తేదీల్లో పార్టీ కార్యకర్తలతో ప్రతినిధుల సమావేశం ఉంటుందన్నారు. అనేక అంశాలపై ముఖ్యంగా ప్రజా సంక్షేమ పథకాలపై తీర్మానాలుంటాయన్నారు. మే 29 న జరిగే మహానాడు బహిరంగ సభను పార్టీ కార్యకర్తతో పాటు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కడపలో జరిగే ఈ మహానాడు బహిరంగ సభకు ప్రొద్దుటూరు నుంచి మే 29 ఉదయం 10 గంటలకు వార్డుల వారీగా కార్యకర్తలు తరలిరావడానికి బైపాస్ నుంచి 400 బస్సులు, 200 కార్లు, 1000 మోటారు బైక్‌ల్లో తరలివెళతామన్నారు. ప్రొద్దుటూరు లో టీడీపీకి ఇచ్చిన మెజారిటీ మేరకు 25వేలమందిని తరలిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చెర్మన్ ఆసం రఘురామిరెడ్డి. టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, పట్టణ మాజీ అద్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, పగిడాల దస్తగిరి, వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు , టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసితులకు న్యాయం చేయండి

కొండాపురం, మే 26 (ఆంధ్రజ్యోతి) : గండికోట నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు స్థానిక ఏఐటీయూసీ కార్యాయలంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని వెంటనే పరిహారానికి సంబంధించిన నిధులు విడుదల కోరారు. ముఖ్యమంత్రి గండికోట నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మనోహర్‌బాబు, వెంకట రమణ, సబ్బారావు, ఖాదర్‌భాష, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

బద్వేలు ,మే 26 (ఆంధ్రజ్యోతి): యోగాతోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు.

కాశినాయనలో:నర్సాపురం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో మైథిలీరెడ్డి అధ్యక్షతన సోమవారం మాస్టర్ ట్రైనర్‌లు గురయ్య,హరినాద్‌లు యోగాపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నిజ జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను ఒక అలవాటుచేసుకోంటే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు.

పరిసరాల శుభ్రతే లక్ష్యం

పోరుమామిళ్ల, మే 26 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతే లక్ష్యమని సర్పంచ్ చిత్తా రవిప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం రంగసముద్రం పంచాయతీ పరిధిలోని సుందరయ్యకాలనీలో డ్రైనేజీ కాల్వలో పేరుకుపోయిన చెత్తచెదారాలను తొలగించే చర్యలు చేపట్టారు. కాలనీలో దాదాపు అన్ని వీధుల్లో డ్రైనేజీ కాల్వలలో పేరుకుపోయిన చెత్తచెదారాలను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా సహకరించి వారి ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజీవ్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మహానాడు పండుగలో జిల్లా బలం చూపాలి



మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్యే రామానాయుడు, తుగ్గల నాగేంద్ర

బద్వేలుటౌన్, మే 26(ఆంధ్రజ్యోతి) : టీడీపీ ఆవిర్భావం తరువాత సీమనడి ఒడ్డులో ప్రతిష్టాత్మకంగా తొలిసారి మహానాడు పండుగను కడపలో నిర్వహిస్తున్నందున కడప జిల్లా సత్తాను చాటాలని ఎమ్మెల్యే రామాంజనేయులు, నియోజకవర్గ పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర, నియోజకవర్గ సమన్వయ కర్త రితేష్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మహానాడుకు తరలివచ్చేందుకు జన సమీకరణపై పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో వారు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు పెద్దపీట వేయడంతోపాటు చారిత్రాత్మక నిర్ణయాలకు మహానాడు వేదిక కానుందన్నారు. భారీగా తరలివచ్చే అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు వారికి తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకుడు బొజ్జ రోశన్న, వెంగల్‌రెడ్డి, మిత్తికా యల రమణ, నరసింహానాయుడు, భూపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మైదుకూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఏపీ రవీంద్ర



మైదుకూరు రూరల్ ,మే 26(ఆంధ్రజ్యోతి) :మైదుకూరు మార్కె ట్ కమిటీ ఛైర్మన్‌గా ఏపీ రవీంద్రతోపాటు 18 మంది పాలక వర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం సోమవారం జీవోను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీలకు పాలకవర్గం నియమిస్తున్న నియాకపత్రాన్ని విడుదల చేసింది.అందులో మైదుకూరు మార్కె ట్ కమిటీ ఛైర్మన్‌గా అందె పాపయ్యగారి వెంకట రవీంద్రను ప్రకటించారు. ఏపీ రవీంద్ర గత టీడీపీ ప్రభుత్వంలో జిల్లా గ్రంథాలయ మెంబర్‌గా పనిచేశారు. మార్కె ట్ కమిటీ గౌరవ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, మెంబర్లుగా మున్సిపల్ ఛైర్మన్, అగ్రికల్చర్ ఏడీఏ, సిండికేట్ రైతు సేవ సమితి, జిల్లా అగ్రిట్రేడ్, మార్కెటింగ్ ఆఫీసర్‌లతో పాటు కందనూరు నాయబ్‌రసూల్, అవస భారతి, బుక్రే క్రిష్ణనాయక్, జేష్టాది ఆశీర్వాదం, నందిమండలం క్రిష్టారెడ్డి, పందిటి కార్తీక, పెంచికలపతి రత్నమ్మ, రామిశెట్టి వెంకటసుబ్బమ్మ, సరితాల హుసే న్‌బీ, వద్దాని వెంకటరామయ్య, వంకమల్లా వెంకటరామిరెడ్డి, గోగు లక్ష్మిభరత్, నాగరూ రు జయలక్ష్మి, శీలం వనజలు మెంబర్లగా నియమితులయ్యారు.మార్కెట్ కమిటీ పాలక వర్గం త్వరలో ప్రమాణస్వీకారం చేయను న్నట్లు ఏపీ రవీంద్ర తెలిపారు.

